సాక్షి
తెలుగు దినపత్రిక

# డిగ్రీ పట్టాలతో మరింత బాధ్యత: ఇస్రో చైర్మన్

**సాక్షి బెంగళూరు:** చదువుతో పాటు డిగ్రీ పట్టాలు రావడంతో మరింత బాధ్యత పెరుగుతుందని విద్యార్థులకు ఇస్రో చైర్మన్ కె.శివన్ సూచించారు. కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగం, కుటుంబంపై బాధ్యతలు పెరుగుతాయన్నారు. ఈక్రమంలో ఇక నుంచి వేసే ప్రతి అడుగూ భవిష్యత్తుకు బాటలు వేసేదిగా ఉండాలని చెప్పారు. సోమవారం సాయంత్రం నగరంలోని చౌడయ్య మెమోరియల్ హాలులో జైన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇస్రో చైర్మన్ కె.శివన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈసందర్భంగా మొత్తం 3,771 మందికి పట్టాలు అందజేశారు.

అందులో 71 గోల్డ్ మెడల్స్, 171 ర్యాంకర్లు, 18 ఎంఫిల్, 104 పీహెచ్‌డీ పూర్తి చేసిన వారు ఉన్నారు. కార్యక్రమంలో జైన్ వర్సిటీ చాన్సలర్ కృష్ణదాస్‌నాయర్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.